# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 27-02-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **రాష్ట్రంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక పోలింగ్ కొనసాగుతోంది.**
3. **అత్యుత్తమ ప్రమాణాలతో గుంటూరుజిల్లా మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని విద్య శాఖమంత్రి నారా లోకేశ్ అధికారులకు సూచించారు.**
4. **శ్రీశైలం కుడి ప్రధాన కాలువ పరిధిలోని జుర్రేరు ఎత్తిపోతల పథకాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు.**
5. **దూరవిద్య ఇంటర్మీడియెట్ పరీక్షల హాల్ టిక్కెట్లు రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని విద్యాశాఖ వెల్లడించింది.**

==========================

భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసిందని, వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. మహాకుంభమేళాను విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ఈ సందర్భంగా ప్రదానమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

--------------------------

మహాకుంభమేళాకు 16 వేలకి పైగా రైళ్లను నడిపామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ లో మంత్రి ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, దాదాపు 4కోట్ల 50 లక్షల మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా ప్రయాణించారని తెలిపారు. కుంభమేళాకు గత రెండు సంవత్సరాలుగా పైవంతెనలు, అండర్‌పాస్‌లను నిర్మించామని తెలిపారు మహాకుంభమేళాను విజయవంతంగా నిర్వహించడంలో రైల్వే పోలీసులు సహా వివిధ సంస్థలు కీలకంగా పనిచేశాయని తెలిపారు. ఈ సంవత్సరం మహాకుంభమేళా భారతదేశపు విశ్వాసం, ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని తెలుపుతూ,

వాయిస్... 31 సెకన్లు

--------------------------

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కొనసాగుతోంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 16 జిల్లాల పరిధిలోని ఒక వెయ్యి 62 కేంద్రాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో 70 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలైన్లో ఉన్నవారందరికీ ఓటేసే అవకాశం కల్పిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది.

మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి జరుగుతున్న ఎన్నికలకు ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటును వేశారు. విజయవాడలోని కోనేరు బసవపున్నయ్య చౌదరి పాఠశాలలో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఓటు వేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రాథమికోన్నత పాఠశాల ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికలకు సంబంధించిన ఓటు హక్కును రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్య మోషెన్ రాజు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ …23 సెకన్లు

---------------------------

దేశంలోనే అత్యుత్తమంగా గుంటూరుజిల్లా మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని విద్య శాఖమంత్రి నారా లోకేశ్ అధికారులకు సూచించారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఆసుపత్రి భవన నమూనాను అధికారులు మంత్రికి నిన్న వివరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, మంగళగిరిలో ప్రజలకు వంద పడకల వైద్యశాల అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. అత్యాధునిక వసతులతో వైద్యులు, రోగులు, సందర్శకుల విభాగాలుగా నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఇందుకోసం ప్రముఖ ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి.. దానికి అనుగుణంగా నిర్మించాలని మంత్రి అధికారులకు సూచించారు.

---------------------------

నంద్యాల జిల్లా బనగానపల్లిలోని శ్రీశైలం కుడి ప్రధాన కాలువ -ఎస్సార్బీసీ పరిధిలోని జుర్రేరు ఎత్తిపోతల పథకాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామని రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. బనగానపల్లిలో ఎత్తిపోతల పథకాన్ని మంత్రి నిన్న పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 25.75 లక్షల నిధులతో ఈ మరమ్మతులు చేయించామని తెలిపారు. ఇకపై ఎస్సార్బీసీ ప్రధాన కాలువకు నీరు వచ్చినన్ని రోజులూ నీటిని పంపిస్తామని వెల్లడించారు. ఈ పథకం ద్వారా 1,515 ఎకరాలకు సాగునీరు, 20 గ్రామాలకు తాగునీరు అందుతాయని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

ప్రజలు, రైతులు నీటిని సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కోరారు. అనంతపురం ఆకాశవాణి ప్రాంతీయ కార్యాలయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్యలపై నిర్వహించిన “అనంత మిత్ర” ఫోన్ ఇన్ ప్రత్యక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఈ రోజు పాల్గొని శ్రోతలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలెక్టర్ సంభాషించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ,

వాయిస్ ...27 సెకన్లు

---------------------------

రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం-ఏపీఓఎస్ఎస్ ఆధ్వర్యంలో దూరవిద్య ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబంధించిన హాల్ టిక్కెట్లను సంస్థ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఏపీఓఎస్ఎస్ సంచాలకులు ఆర్. నరసిం హారావు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి జరగనున్న ఈ పరీక్షలకు హాజరైయ్యే అభ్యర్థులు సంబంధిత స్టడీ సెంటర్ల నుంచి హాల్ టిక్కెట్లను పొందాలని సూచించారు. అలాగే www.apopenschool.ap.gov.in సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

---------------------------

వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తిరుపతి జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి జె.రమణయ్య తెలిపారు. తిరుపతిలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, వేసవి కాలం నేపథ్యంలో అగ్నిప్రమాదాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరాని పరిశీలించాలని కోరారు. దుకాణాలలో కూడా ముందస్తు అగ్నిమాపక చర్యలు పాటించాలని సూచిస్తూ...

వాయిస్ 34 సెకన్లు

---------------------------

మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లాలోని కోటప్పకోండ త్రికూటేశ్వర స్వామి వారి ఆలయంలో గత రాత్రి ప్రభల తిరునాళ్లను ఘనంగా నిర్వహించారు. పల్నాడుతో పాటు చుట్టు ప్రక్కల జిల్లాలనుండి పెద్ద సంఖ్యలో జాతరకు భక్తులు తరలివచ్చారు. ఈ సంవత్సరం 18 భారీ ప్రభలతో పాటు వందలాది చిన్న ప్రభలను స్వామివారికి సమర్పించారు. కాగా నిన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

=======================